క్లుప్తంగా

పోడు సాగుకు ఆటంకం కలిగించొద్దు

ములకలపల్లి: ఎన్నోఏళ్లుగా చేసుకుంటున్న పోడు సాగుకు అటవీశాఖ అధికారులు ఆటంకం కలిగించొద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ములకలపల్లిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండలకమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. హక్కుపత్రాలు వచ్చిన పోడు భూముల్లో సేద్యానికి అడ్డువస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో సర్వే నిర్వహించి, నేటికీ పట్టాలు రాని పోడుభూములకు వెంటనే హక్కు పత్రాలివ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గ్రామాలకు తాగునీరు, విద్యుత్, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించాలన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, గౌరి నాగేశ్వరరావు, రజకసంఘం నాయకులు డిష్ రాంబాబు, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, గోపగాని లక్ష్మీనర్సయ్య, మంచాల సారయ్య పాల్గొన్నారు.

నగదు వితరణ

మణుగూరురూరల్: మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయతీ విద్యానగర్‌కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన మడిపెద్ది నాగేష్‌కు భరోసా వెల్ఫేర్ సొసైటీ చేయూతనందించింది. దాతల సహకారంతో మంగళవారం రూ.6వేల నగదును, బియ్యం నిత్యావసరాలను సొసైటీ గౌరవ అధ్యక్షులు లింగబాబు చేతుల మీదుగా అందించారు. అలాగే అనారోగ్యంతో మరణించిన ఆరుట్ల సురేష్‌బాబు కరుటుంబానికి కూడా భరోసా సొసైటీవారు బియ్యం, నిత్యావసరాలను పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు ఎండి.అమీనుద్దీన్, సభ్యులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

రిక్షా కాలనీలో ఫీవర్ సర్వే

మణుగూరురూరల్: మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయితీ రిక్షాకాలనీలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. సర్వేలో భాగంగా పిహెచ్‌సి వైద్యసిబ్బంది రిక్షా కాలనీలో ఇంటింటిని సందర్శించి పరిసరాలను పరిశీలించారు. నీరు నిల్వ ఉన్న కంటైనర్లను తొలగించి శుభ్రం చేశారు. పలువురు జ్వర పీడితుల నుంచి రక్తనమూనాలను సేకరించారు. అలాగే కిడ్నీ సమస్యతో బాధపడుతున్న తొమ్మిదేళ్ల బాలికను ఖమ్మం ఆస్పత్రికి రిఫర్ చేశారు. సిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, పుష్ప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు ఇవ్వాలి

చర్ల: ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు సకాలంలో పంట రుణాలు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం చర్లలోని బీఎస్ రామయ్యభవన్‌లో పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు అధ్యక్షతనన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాల్సి ఉందని, ఈ తరుణంలో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయవద్దని ఆయన అన్నారు. జిల్లా నాయకులు కొలగాని బ్రహ్మాచారి, మండల కమిటీ సభ్యులు కారం నరేష్, దొడ్డి హరినాగవర్మ, పామారు బాలాజీ, పొడుపుగంటి సమ్మక్క, తాటి నాగమణి పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

దమ్మపేట: ఆరోగ్యకరమైన జీవనం కోసం వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వ వైద్యుడు దివాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని పార్కలగండి గ్రామంలో డ్రై డే, ఉచిత వైద్య శిబిరంను, పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ దివాకర్, సిబ్బందితో కలిసి గ్రామస్తుల ఇళ్ల పరిసరాలలోని నీటి నిల్వలను పారబోయించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరంలో అనారోగ్య బాధితులను పరీక్షించి, తగు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఆశాలు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ

దుమ్ముగూడెం: మండలంలోని ఆర్లగూడెం పోస్టల్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా పనిచేసిన కొండపాక రాజేశ్వరచారి పదవి విరమణ చేశారు. మంగళవారం దుమ్ముగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ వద్ద సబ్ పోస్ట్ మాస్టర్ ఎస్.ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన పదవీ విరమణ సన్మాన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా భద్రాచలం పోస్టల్ నార్త్ సబ్ డివిజన్ ఏఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. రాజేశ్వర చారి, సతీమణి హేమలతను శాలువతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఎంటీఎస్ పూర్ణ దుర్గ, దుర్గాప్రసాద్, ఆనంద గోపాల్, తోటి ఉద్యోగస్తులు కోటిరెడ్డి, సాగర్, శివ, సురేష్, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

ఆగడాలు అరికట్టండి

మణుగూరుటౌన్: మండలంలో విద్యా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టానుసారంగా చేస్తున్న ఫీజులు వసూలను కట్టడి చేయాలని మణుగూరు ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవి తహసీల్దార్ రాఘవరెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు.

అభివృద్ధికి కృషి చేస్తా..

- సమస్యల పరిష్కారానికి సిద్ధం
- దుమ్ముగూడెం మండల పర్యటనలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట్రావు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం ఎంపీపీ రేసు లక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దుమ్ముగూడెం మండలం అభివృద్ధికి అధికారులు ఏ పనులు చేపట్టిన వాటికి సంబంధించిన ప్రతిపాదన తన వద్దకు తీసుకొస్తే మంత్రులు ఉన్నతాధికారులతో మాట్లాడి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. మండలంలో మిషన్ భగీరథ నీరు రాని గ్రామాలకు ఆ గ్రామాల్లో మోటార్‌లను ఏర్పాటు చేసి, పంచాయతీ ట్యాంకులు నుంచి ఇంటింటికీ నీరు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం రేకుబల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలతో కలిసి భోజనం చేశారు. తర్వాత ఏపీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు చొరవతో లక్ష్మీనగరం నుంచి అచ్యుతాపురం వెళ్లే రహదారిని ఎమ్మెల్యే వెంకట్రావు పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు కొంచెం ఆలస్యం అవ్వచ్చు కానీ కల్వర్టు నిర్మాణ పనులు తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేసిన పల్లీపట్టీ యూనిట్‌ను సందర్శించి నిర్వహకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్వహకులు ఐటీడీఏ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే ట్రైకార్ జీఎంను ఫోన్‌లో సంప్రదించడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు, పుస్తకాల పంపిణీ చేశారు. నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తహీనత నిర్మూలన అవగహన కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, సీఐ అశోక్, తహసీల్దార్ చంద్రశేఖర రావు, ఎంపీడీఓ ఈదయ్య, మండల ప్రత్యేకాధికారి, ఆర్అండ్‌బీ డీఈ హరిలాల్, ఎంపీఓ ముత్యాలరావు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చారిత్రక నిర్ణయం


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేటరూరల్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ నిర్ణయం చరిత్రాత్మకమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం అశ్వారావుపేట క్యాంపు కార్యాలయంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీ పథకాల్లో రుణమాఫీ హామీ కూడా ఇచ్చిన మాట ప్రకారం అమలు చేయడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. అనంతరం పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్, మొగళ్లపు చెన్నకేశవరావు, తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, సుంకవల్లి వీరభద్రరావు, జ్యేష్ట సత్యనారాయణ చౌదరి, కేధార్‌నాథ్, మిండా హరిబాబు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతుల వెల్లువ

దమ్మపేట: పలు వినతులతో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ క్యాంప్ కార్యాలయానికి, నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పోటెత్తారు. మంగళవారం అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజలు, మండలంలోని గండుగులపల్లి గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జారేను మర్యాదపూర్వకంగా కలిశారు. వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే.. ప్రతి ఒక్కరితో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా, తనను నేరుగా సంప్రదించవచ్చని సూచించారు.

ఆటంకం కలిగిస్తే చర్యలు


పనుల్లో సూచన చేస్తున్న డీఎల్పీఓ సుధీర్ కుమార్

కరకగూడెం(పినపాక): అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని డీఎల్పీఓ సుధీర్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని బయ్యారం ఎక్స్ రోడ్‌లో మంగళవారం రెండో రోజు డ్రెయినేజీ పూడికతీత పనులను ఆయన దగ్గరుండి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. రెండోరోజు పూడికతీత పనులు చేపడుతున్న సమయంలో పలువురు దుకాణదారులు, ఇంటి యజమానులు తమకు ఇబ్బంది కలుగుతోందని, వీటిని ఆపాలని అధికారులతో వాదించారు. పోలీసుల సహాయంతో వారికి సర్ది చెప్పి అక్కడ నుండి పంపించారు. ఎవరు పూడిక తీత పనులను అడ్డుకోవద్దని, అటువంటి వారిపై ప్రభుత్వం పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన విద్యావిధానంపై అవగాహన

మణుగూరుటౌన్: పూర్వ ప్రాథమిక విద్య 3–6 సంవత్సరాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్‌గా తీర్చిదిద్దేందుకు నూతన జాతీయ విద్యా విధానంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుట్టమల్లారం రైతు వేదికలో జరిగిన అవగాహన సదస్సులో అంగన్‌వాడీలకు ఐసీడీఎస్ సీడీపీఓ జయలక్ష్మి ప్రీ ప్రైమరీ పాఠ్యాంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం గుట్టమల్లారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సికిల్ సెల్ అనిమియా వ్యాధి లక్షణాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుశీల, సరోజిని, సత్యవతి, సుశీల, భద్రమ్మ, పద్మ, పద్మ, చక్కుబాయి, బీసీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి


బూర్గంపాడు: సారపాకలో ఆందోళన చేస్తున్న ఐద్వా నాయకులు

భద్రాచలంటౌన్: సారపాక గాంధీనగర్ కాలనీలో చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన నింధితుడిని కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రగతిశీల మహిళా సంఘం కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థలకు అలవాటే చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరిపై లైంగిక దాడులకు పాల్పడుతూ హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో మద్యం, గంజాయిని అరికట్టి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళలకు భద్రత కల్పించాలని ఆమె కోరారు. సమావేశంలో సావిత్రి, సరోజిని, దుర్గ, లక్ష్మి, ముత్తక్క, సరిత, కుమారి, శారద, భవాని, మహేశ్వరి, గంగా, భూలక్ష్మి, కోటేశ్వరి, ఈశ్వరమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: సారపాక గాంధీనగర్‌లో మూడేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన కామాంధుడిని కఠినంగా శిక్షించాలని ఐద్వా, దిశ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. సారపాక ప్రధాన కూడలిలో మహిళలు, నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు మహాలక్ష్మి మాట్లాడుతూ.. ముక్కుపచ్చలారని మూడేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి యత్నించిన కుందల్‌రామ్‌ను జీవితాంతం జైలులో ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు పాపినేని సరోజిని, ఎస్‌కె.అబీదా, జ్యోతి, రాధా, నాగమణి, మరియమ్మ, అన్నపూర్ణ, బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

న్యాయ విచారణ జరిపించాలి

సారపాకలో చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ ఘటన పై సారపాకలో మంగళవారం ఆందోళన చేపట్టారు. సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించిన నిందితుడికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల సత్యనారాయణ, వైఎస్ రెడ్డి, రాంబాబు, రవి, మనోజ్, అలివేలు, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపీపీ

అశ్వాపురం: రైతుభరోసా కార్యక్రమంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అభిప్రాయాలు సేకరించారు. బూర్గంపాడులో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో ఏడీఓ తాతారావు, ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, రైతులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేశారు.

నోట్ పుస్తకాల పంపిణీ

చర్లరూరల్: మండలంలోని కొర్కట్‌పాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 35 మంది విద్యార్థులకు సత్యనారాయణపురం ఉన్నత పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు కూచిబొట్ల పార్థసారథి మంగళవారం నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పలకలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు, గ్రామ పెద్ద రవ్వ మూకయ్య, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చర్ల: చర్ల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చర్లలోని సంత మార్కెట్ కాంప్లెక్స్‌లో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కడియాల సత్యనారాయణ, తూముల సధానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ అరసవల్లి వెంకటేశ్వారావుల సమక్షంలో ఈ ఎంపిక జరిగింది. అధ్యక్షుడిగా అలజంగి జోగారావు, ప్రధాన కార్యదర్శిగా తోటపల్లి రాంబాబు, కోశాధికారిగా అయినవిల్లి శ్రీను, ఉపాధ్యక్షుడిగా కోండ్రు హరీష్, కార్యదర్శిగా రాజేష్, ప్రచార కార్యదర్శిగా గోరంట్ల శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన మేర కృషి చేస్తామని తెలిపారు. సంఘం సీనియర్ నాయకులు గంద్రేటి సూర్యనారాయణ, తోటపల్లి రమణ, పాపారావు, గంగరాజు, మల్లేష్, నర్సింహారావు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ లెక్క తేల్చాలి

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపీఎఫ్ లెక్కల వివరాలను తెల్పి చిట్టీలను వెంటనే అందించాలని, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు ఆర్.మధుసూధన్ రెడ్డి సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. మంగళవారం ఏరియాలోని పలు విభాగాల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు, ప్రైవేట్ సెక్యూరిటి గార్డులను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వి.జానయ్య, పి.సంజీవరావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

దుమ్ముగూడెం: మండలంలోని బి.కొత్తగూడెం, వైట్‌నాగారం, పాత మారేడుబాక, రామారావు పేట, గంగోలు, ధర్మవరం, సింగవరం, గంగారం గ్రామాల్లో ఎఫికర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రజలకు పంపిణీ చేశారు. సంస్థ బాధ్యులు మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి వంశీ, ఆషా, ఏఎన్ఎం, ఎఫికోర్ సిబ్బంది సావిత్రి, కిరణ్ బాబు జాన్ బాబు వెంకటేష్, గ్రామ పెద్దలు నాగేశ్వరరావు, ప్రజలు పాల్గొన్నారు.

రూ.600 కూలి చెల్లించాలి

దుమ్ముగూడెం: వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి రోజు కూలి రూ.600 రూపాయలు చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి దాసరి సాయన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. కుంద కన్నయ్య, రామ్ చిట్టి, వెంకట్, రాజు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే మనుగడ


సబ్ సెంటర్ ఆవరణలో మొక్క నాటి నీరుపోస్తున్న వైద్యాధికారులు

అశ్వారావుపేటరూరల్: ఖాళీ ప్రదేశాల్లో విధిగా మొక్కలను నాటి, వాటిని సంరక్షించుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ రాందాస్ నాయక్, డాక్టర్ కృష్ణదీపక్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు మండలంలోని వినాయకపురం పీహెచ్‌సీ, నందిపాడు, తిరుమలకుంట, రెడ్డిగూడెం సబ్ సెంటర్ల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా కేంద్రాల్లో వైద్యాధికారుల చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమాల్లో సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, రాజు, శ్రీనివాస్, రవి, విజయ్‌రెడ్డి, శారద, లక్ష్మి, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, జ్యోతి, రాములమ్మ, బేబినాంచారి, కృష్ణవేణి, సౌజన్య, భవాని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్లరూరల్: కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం వైద్యాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మొక్కలను నాటారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి, హెల్త్ సూపర్ వైజర్ రాంప్రసాద్, ల్యాబ్ టెక్నిషియన్ గోపి, స్టాఫ్ సిస్టర్ సరస్వతి, ఉమా, ఫార్మసిస్ట్ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

గుండాల: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించుకునే బాధ్యత వారిపై ఉండాలని ప్రభుత్వవైద్యాధికారి మనేష్ రెడ్డి అన్నారు. ఆస్పత్రి ఆవరణలో మంగళవారం మొక్కలు నాటినట్లు తెలిపారు. అంతరిస్తున్న అడవుల నేపథ్యంలో మొక్కలు నాటడం చాలా అవసరమన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌వి పద్మ, ఎల్‌టీ రమేష్, ఎంటీఎస్ సత్యం, హెచ్ బిక్ష, రాఘవులు, అరుణ, మంగ, ధనమ్మ, కమల, అనసూర్య, మీనా, మౌనిక, సంఫీత, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి పోటీలు

చర్లరూరల్: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థిని, విదార్థులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రీడా పాఠశాలలో నాలుగో తరగతి ప్రవేశానికి బుధవారం చర్ల ప్రభుత్వ హైస్కూలులో ఎంపికలు జరగనున్నట్లు మండల విద్యాశాఖాధికారి బి.ఝుంకీలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిది అంశాలలో ప్రతిభ కనబరచిన వారిని ఎంపిక చేసి జిల్లా స్థాయిలో జరగనున్న పోటీలకు పంపడం జరుగుతుందన్నారు.

27, 28వ తేదీల్లో..

దుమ్ముగూడెం: తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశానికి ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని యంఈఓ సున్నం సమ్మయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని విద్యార్థిని, విద్యార్థులు లక్ష్మీనగరం గ్రామంలోని రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో నిర్వహించే ఎంపికలో పాల్గొనాలని సూచించారు. ఈ నెల 27వ తేదీన బాలురు, 28న బాలికల ఎంపికలు జరుగుతాయని అన్నారు. విద్యార్థులు ఆగస్టు 31, 2016 లోపు పుట్టిన వారు అర్హులని, 3.30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగుపందెం, షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సీ బ్యూలీటి టెస్ట్ మొదలైన అంశాలలో ప్రతిభ కనబరిచిన 20 మంది బాలురు,20 బాలికలను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. కాబట్టి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, మూడు ఫోటోలతో హజరు పర్చాలని కోరారు.

చంద్రుగొండ: ప్రభుత్వ క్రీడాపాఠశాలల్లో 4వ తరగతి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ఆయన పాఠశాలల పీఈటీలతో సమావేశమైయ్యారు. ఈ నెల 27న విద్యావనరుల కేంద్రం ఆవరణలో విద్యార్థుల ఎంపిక ఉంటుందన్నారు. అర్హత ఉన్న విద్యార్థులు స్టడీ, ఆధార్‌కార్డ్, పాస్‌పోర్ట్ ఫొటోలతో ఉదయం 10 గంటల వరకు హాజరు కావాల్సిందిగా కోరారు.

ములకలపల్లి: తెలంగాణా క్రీడాపాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశానికి ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ శ్రీరామ్మూర్తి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను రేపు (27వ తేదీ) మండలకేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో వివిధ అంశాల్లో క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలపరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని 2016 ఆగష్టు 31వ తేదీలోపు జన్మించిన విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొన వచ్చని తెలిపారు.

అన్నపురెడ్డిపల్లి: తెలంగాణ క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 27వ తారీకు నుంచి అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపికలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2016వ సంవత్సరం లోపు జన్మించిన విద్యార్థిని, విద్యార్థులు అర్హులని, 9 అంశాలలో ప్రతిభ కనబరిచిన 20మంది బాలురు, 20 మంది బాలికలను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో జరగనున్న పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల బాల బాలికలు స్టడీ సర్టిఫికేట్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలని కోరారు.

మొక్కజొన్న విత్తనాల పంపిణీ


బాధిత రైతులకు మొక్కజొన్న విత్తనాలు అందిస్తున్న దృశ్యం

గుండాల: ప్రమాదవశాత్తు మొక్కజొన్న చేన్లు అగ్నికి ఆహుతై తీవ్రంగా నష్టపోయిన బాధిత రైతులకు వాసవీ క్లబ్ గ్రీన్‌ఫీల్డ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా మొక్కజొన్న విత్తనాలను పంపిణీ చేశారు. మండలంలోని పోతిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పదిమంది రైతులు యాసంగిలో మొక్కజొన్న సాగు చేయగా చేతికందే దశలో నిప్పుపడి చేన్లు కాలిపోయిన సంఘటన విధితమే. కాగా తీవ్రంగా నష్టపోయిన రైతులకు వాసవీక్లబ్ గ్రీన్ ఫీల్డ్ అధ్యక్షుడు మానాల వెంకటేశ్వర్లు నాడు రైతులను పరామర్శించి, పంటలను పరిశీలించి, రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఉచితంగా విత్తనాలను పంపిణీ చేశారు. పలు కంపెనీలకు చెందిన రూ.75 వేలు విలువ చేసే మొక్కజొన్న విత్తనాలను బాధత రైతులకు ఒక్కొక్కరికీ ఐదు పాకెట్ల చొప్పున అందించిచారు. కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి పి.ఉపేందర్‌రావు, కోశాధికారి అనుమోలు వెంకటేశ్వర్లు, వాసవీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మానాల నారాయణ మూర్తి, జెడ్పీటీసీ వాగబోయిన రామక్క తదితరులు పాల్గొన్నారు.

'సికిల్‌సెల్'పై అవగాహన

నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో అనీమియా సికిల్‌సెల్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాథమిక వైద్యశాలలు, ఐసీడీఎస్ సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో ర్యాలీలు చేపట్టారు. వక్తలు మాట్లాడుతూ.. వ్యాధి బారిన పడిన వారికి రక్త హీనత ఏర్పడి చేతులు, కాళ్ల వాపులు రావడంతోపాటు మరికొన్ని లక్షణాలు ఉంటాయని వివరించారు. జూన్ 19 నుండి జూలై 3 వరకు ప్రతి పీహెచ్‌సీ, సబ్‌సెంటర్, అంగన్‌వాడీ కేంద్రాల్లో సికిల్‌సెల్ ఎనిమీయా టెస్ట్‌లు చేస్తారని, 0–40 సంవత్సరాల లోపు వారు టెస్టులు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. – సాక్షి నెట్‌వర్క్


చర్లరూరల్: రక్తహీనతపై ర్యాలీ దృశ్యం


దుమ్ముగూడెం: అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట్రావు, అధికారులు


బూర్గంపాడు: సారపాకలో సికిల్ సెల్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ అధికారులు


అశ్వారావుపేటరూరల్: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది


అన్నపురెడ్డిపల్లి: ర్యాలీ చేపట్టిన వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది